www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం | 27 | జనవరి | 2026 | పేజీలు: 08

# రాజ్యాంగ స్ఫూర్తితో సమాన హక్కులు

## సార్వభౌమిక దేశం మన భారత దేశం

## మీడియా అకాడమి చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** ప్రజా స్వామ్య వ్యవస్థలో భాగంగా సర్వసత్తాక సార్వభౌమిక దేశం మన భారతదేశం అని తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి కార్యాలయంలో 77వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 1947లో స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో డా.బిఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారు. రాజ్యాంగం 1950 జనవరి, 26వ తేదీ నుండి అమలులోకి ..మిగతా 2లో



# గణతంత్ర్ర సంబరం

## పేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## పరేడ్ మైదానంలో జాతీయ పతాకావిష్కరణ

## కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి :** గణతంత్ర సంబరాలు అంబరాన్నంటాయి. 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్ ను పరిశీలించారు. ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్ హక్ , డిఎస్ పి.లింగయ్య, ఆర్డీవో ..మిగతా 2లో



# పతాక అంచున నల్గొండ ప్రగతి

## జాతీయ జెండా రెపరెపలు

## కలెక్టర్ చంద్రశేఖర్





**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలకు ఇచ్చిన తన సందేశంలో వివిధ శాఖల ద్వారా జిల్లా అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం స్వతంత్ర సమరయోధులను ..మిగతా 2లో

# సంస్కృతి ఉట్టిపడేలా అలరించిన ప్రదర్శనలు

## ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 77వ గణతంత్ర వేడుకలు

## జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ..మిగతా 2లో

# స్వతంత్ర ఫలాలు అందరికి అందాలి

## హుస్నాబాద్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, అక్షిత ప్రతినిధి :** 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ ..మిగతా 2లో



## పతాక అంచున నల్గొండ ప్రగతి



**మొదటి పేజీ తరువాయి...**

సన్మానించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.వారి శాఖలకు సంబంధించి అభివృద్ధిని తెలిపే విధంగా మున్సిపాలిటీ, జిల్లా వైద్య ఆరోగ్య, ఉద్యాన, వ్యవసాయ, డిఆర్డిఏ, పోలీస్, గృహ నిర్మాణ, సంక్షేమ ,రోడ్ ట్రాన్స్పోర్ట్, ఐసిడిఎస్, అగ్నిమాపక శాఖలు రూపొందించిన శకటాలు ప్రదర్శన ఇచ్చాయి.

అంతేకాక ఆయా శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ లు ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖలలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హఫీజ్ ఖాన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంస్కృతి ఉట్టిపడేలా అలరించిన ప్రదర్శనలు





**మొదటి పేజీ తరువాయి...**

భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీసు పరేడ్ వాహనంపై పరేడ్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరాలను వెల్లడించారు.ఆ తర్వాత కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీసుల ఉత్తమ సేవలకు గాను పలువురికి మెడల్స్ అందించారు. ఉత్తమ పనితీరుకు ప్రశంసా పత్రాలు కొలమానమని తెలిపారు. రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్ళను తిలకించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిళ, అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా, అదనపు ఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్రా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో సమాన హక్కులు

**మొదటి పేజీ తరువాయి...**

వచ్చిందన్నారు. ప్రతి మనిషికి జీవించే హక్కు, వైద్య, విద్యా హక్కు, రక్షణ వ్యవస్థ, చట్టాలు, మొదలగు అంశాల గురించి రాజ్యాంగంలో పొందుపర్చారని ఆయన వివరించారు. దేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థ మూలం అన్నారు. మన రాజ్యాంగం రూపొందించిన ప్రకారం దేశంలోని కోట్ల మంది ప్రజలు తమ మత విశ్వాసాలు, మతాల అనుశాసనం ప్రకారం ఎవ్వరికి నచ్చిన మతాన్ని వారు ఆచరిస్తున్నారని తెలిపారు. మన రాజ్యాంగ స్ఫూర్తితో మన దేశంలో అందరికి సమాన హక్కులు, కుల, మత, లింగ, వర్ణ భేదాలు లేకుండా ప్రపంచంలో పరిపాలన అందిస్తున్న ఎకైక దేశం మన దేశమే అన్నారు.



ఆ నాడు దళిత వర్గాలకు, పేద వర్గాలకు నష్టం వాటిల్లకుండా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆ నాడే ఆలోచించి అందిరికి తగిన న్యాయం జరిగేలా రాజ్యాంగంలో పేర్కొన్నారని తెలిపారు. అదే విధంగా దేశంలో కులాలు, మతాలు, ఎవరి విశ్వాసాలు వారికి ఉన్నా దేశంలోని పౌరులంతా భారతీయులే అని మన రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొన్నారని ఆయన వివరించారు. మనం ఈ రోజు కుల, మత వివక్ష లేకుండా అందరం కలిసి మెలసి జీవిస్తున్నామంటే రాజ్యాంగం మనకు కల్పించిన సమాన హక్కులు, అవకాశాలు మాత్రమే అని అన్నారు. ఈ ఫలాలు రాబోయే మన ముందు తరాలకు కూడా అందాలని ఆయన ఆకాక్షించారు. అదే విధంగా తెలంగాణ మీడియా అకాడమీ జర్నలిస్టుల సంక్షేమం, శిక్షణా తరగతుల ద్వారా జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలు పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. రాబోయే రోజులలో జర్నలిస్టుల సంక్షేమం, జర్నలిస్టుల శిక్షణా కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ మీడియా అకాడమి దేశంలోనే మొదటిస్థానంలో ఉండేలా అకాడమి సిబ్బంది అందరం కలిసి పని చేద్దాం అని హితవుపలికారు.

ఈ కార్యక్రమంలో మీడియా అకాడమి సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వర రావు, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణ చందర్ రావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, ఎమ్.కె. రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర సంబరం

**మొదటి పేజీ తరువాయి...**

రామచందర్ నాయక్,జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు కాంత్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు






తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు కలెక్టర్ కార్యాలయంలో,జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

# స్వతంత్ర ఫలాలు అందరికి అందాలి

**మొదటి పేజీ తరువాయి...**

జెండా ఎగుర వేశారు. పట్టణంలో వివిధ ప్రాంతాల్లో స్థానిక నేతలు ప్రజలతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం నెహ్రూ విగ్రహం, గాంధీ విగ్రహం మున్సిపల్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన మహనీయులకు నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఫలాలు భవిష్యత్



తరాలకు అందించే విధంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. స్థానిక నాయకులు, ఉద్యోగులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలపై కొరడా

**రూ.1 కోటి విలువైన 10 టన్నుల నకిలీ ఎచ్ టి పత్తి విత్తనాలు పట్టివేత**

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**అక్రమ నకిలీ పత్తి విత్తనాల వ్యాపారంపై ఉక్కుపాదం**

**రైతులు లైసెన్సు పొందిన దుకాణాలలో మందులు కొనుగోలు చేసి,రసీదు తప్పకుండా తీసుకోవాలి**

**వ్యవసాయ శాఖ జిల్లా అధికారి జాన్ సుధాకర్**

**20 ఎకరాలకు సరిపడ నకిలీ విత్తనాలు**



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లాలో రైతులను మోసం చేస్తూ నకిలీ ఎచ్ టి పత్తి విత్తనాలను అక్రమంగా విక్రయిస్తున్న వారిపై నారాయణపేట జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. సోమవారం నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పత్రికా సమావేశం నిర్వహించి, జిల్లాలో పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాల వివరాలను వెల్లడించారు.ఈనెల 25 సాయంత్రం నారాయణపేట మండలం బండగొండ గ్రామం మరియు కొత్తపల్లి మండలం భూనీడ్ గ్రామంలలో జిల్లా పోలీసులు,టాస్క్ ఫోర్స్ ప్రత్యేక పోలీసు బృందం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో, సుమారు రూ.1 కోటి విలువైన 10 టన్నుల (100 క్వింటాళ్ల) నకిలీ ఎచ్ టి పత్తి విత్తనాలను నిందితులైన తండ్రీకొడుకుల ఇళ్ల నుండి మరియు వారి స్వాధీనంలో నుంచి స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో

ఎ1గా వి. బాలకృష్ణ నాయుడు, భూనీడ్ గ్రామం, కొత్తపల్లి మండలం, నారాయణపేట జిల్లాకు చెందినవాడు కాగా ఎ2గా శశివర్ధన్ నాయుడు, భూనీడ్ గ్రామం, కొత్తపల్లి మండలం, నారాయణపేట జిల్లాకు చెందినవారు.ఈ ఘటనకు సంబంధించి నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు, మద్దూరు పోలీస్ స్టేషన్‌లో మరో కేసు చొప్పున మొత్తం రెండు కేసులు నమోదు చేయబడినట్లు ఎస్పీ తెలిపారు.విచారణలో,నిందితులు నకిలీ ఎచ్ టి పత్తి విత్తనాలను అక్రమంగా రవాణా చేసి, నారాయణపేట జిల్లాలో రైతులకు అధిక ధరలకు విక్రయిస్తూ భారీగా లాభాలు పొందుతున్నట్లు తేలింది. ఎ1 నిందితుడు గతంలో మద్దూరు, నర్వ, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ఆ కేసులన్నీ ప్రస్తుతం కోర్టుల్లో విచారణలో ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారంలో ఎవరైనా పాల్గొంటే,రవాణా చేసినా,సరఫరా చేసినా లేదా అధిక ధరలకు



విక్రయించినా, వారిపై చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ప్యాకింగ్ లేని లేదా అనుమానాస్పద విత్తనాలను కొనుగోలు చేయవద్దని, నకిలీ విత్తనాల వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ... ఇప్పుడు పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాలు సుమారు మూడు మండలాల్లో పంటలు వేయడానికి సరిపడే పరిమాణంలో ఉన్నాయని తెలిపారు.రైతులు గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ షాపులలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని,లాట్ నెంబర్ ఉన్న విత్తనాలనే కొనాలని సూచించారు.ఎక్కడైనా అక్రమంగా నకిలీ విత్తనాలు అమ్మితే వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఈ కేసును విజయవంతంగా ఛేదించినందుకు, డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో సమర్థవంతంగా పనిచేసిన నారాయణపేట, కోస్గి సీఐలు, శివశంకర్, సైదులు, నారాయణపేట రూరల్ మరియు మద్దూరు ఎస్ఐలు విజయ్ కుమార్,రాముడు, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ పురుషోత్తం, ప్రత్యేక పోలీసు బృందం, వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ అభినందించారు.

## టీజీవో భవనంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో టీజీవో భవన్ నందు అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని తరువాత భారతదేశానికి ఒక రాజ్యాంగాన్ని రచించి దానిని అమలులోకి తీసుకువచ్చి నేడు సర్వసత్వక గణతంత్ర రాజ్యాంగ ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారతదేశ అవతరించిందని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులను భారత రాజ్యాంగ నిర్మాణ కర్తలకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళ కార్యదర్శి పి సుధారాణి టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తెలంగాణ అగ్రి డాక్టర్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలాజీ టీజీవో రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి ప్రిన్సిపల్ విజయ కుమారి అరుణ జ్యోతి శాంతి కుమారి బి కృష్ణార్జునరావు జల్లి పుష్ప రాజు మోదుగు వెంకటేశ్వర్లు బి మోహన్ తిరుపతిరావు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేగం, విశ్వసనీయత అక్షిత దిన పత్రిక ప్రత్యేకత

**క్యాలెండర్ ఆవిష్కరణలో కార్పొరేటర్ రవీందర్**



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** వేగం, విశ్వసనీయత అక్షిత జాతీయ దిన పత్రిక ప్రత్యేకత అని, సంచలనాత్మ కథనాలతో ప్రజలకు చేరువవుతుందని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా. పాలడుగుల సురేందర్ తో కలిసి అక్షిత జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్పొరేటర్ రవీందర్ మాట్లాడుతూ వాస్తవాలకు ప్రాముఖ్యత ఇస్తూ ప్రజల నమ్మకాన్ని అక్షిత పత్రిక సంపాదించకున్నదని అయన కొనియాడారు. జనం నాడిని పట్టుకొని ప్రజల సమస్యలను పట్టించుకోని వెలుగులోకి తీసుకొస్తున్న పత్రిక అక్షిత దిన పత్రిక వాట్సాప్ వార్తలకు ముందే నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించడంలో అక్షిత ఎప్పుడూ ముందుంటుందన్నారు. వార్తలు సూటిగా సుత్తి లేకుండా కల్మషం లేని నికార్సైన వార్తలతో నిజాయితీతో మాట రాని వారి మాటై గొంతు లేని వారి గొంతుకై నిరంతరం ప్రజాసమస్యలు వెలికి తీసి పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్న అక్షితకు జననీరాజనాలు పలుకుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అక్షిత హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ కొడేపాక శ్రీకాంత్, కాజీపేట రిపోర్టర్ సునీల్, స్థానికులు బొంద్యాలు,తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలపైనే దాడులా !

**తెలంగాణలో హిందూ దేవాలయాలకు రక్షణ లేదా?**

**ఎంకనోళ్ల వెంకటేష్ "బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చ కార్యవర్గ సభ్యులు**





**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో అసలు హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోతుందని, హిందూ దేవాలయాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు ఎంకనోళ్ళ వెంకటేష్ అన్నారు. రాత్రి ఫరూక్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామంలో పురాతన దేవాలయం ,శక్తి వంతమైన అమ్మవారి మైసమ్మ దేవాలయం ముందు ఉన్న గుడిని గుర్తు తెలియని వాహననీ ధ్వంసం చేసినట్టు తెలిపారు. అది యాదృచ్ఛికంగా జరిగిందా లేదా కావాలనే ధ్వంసం చేశారా ..పోలీసులు విచారణ జరిపించి నిందితులను శిక్షించాలని కోరారు. ఈ మధ్య తెలంగాణ రాష్ట్రంలో హిందూ దేవాలయాల పైన జరిగిన సంఘటనలు చూస్తుంటే అటు పోలీసులు ఇటు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తుంది. ఈ రాష్ట్రంలో హిందువులకు గాని హిందూ దేవాలయాలకు గానీ రక్షణ ఉందా అని ప్రశ్నించారు. లేని పక్షంలో హిందూ సంఘాలన్ని సంఘటితమై ఈ ప్రభుత్వం పైన నిరసనగా ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు....

## ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ బిల్డింగ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి : నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ బిల్డింగ్ (ఎఇ /77) నందు 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆర్గనైజింగ్ సెక్రటరీ పిల్లి శ్రీనివాస్, స్థానిక బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసిన ఉపాధ్యక్షులు అలుపూరి శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని, ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డి దుర్గాప్రసాద్ సీనియర్ అసిస్టెంట్, లక్ష్మీనారాయణ, విజయ్, నాగార్జున లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు నక్క కిషోర్, జంగా ప్రకాష్, వి రాజేష్, చిన్న దుర్గయ్య, కే రామస్వామి, బిట్టు, కన్నా, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల విద్యార్థి ఘనత? రాష్ట్రానికి గర్వకారణం!

### 5634 మీటర్ల పర్వతాన్ని అధిరోహించిన నూత్ పల్లి లింబాద్రి



ఆర్మూర్, అక్షిత ప్రతినిధి: డొంకేశ్వర్ మండలం నూత్ పల్లి గ్రామ బీసీ గురుకులంలో 10వ తరగతి చదువుతున్న మాలావత్ లింబాద్రి అసాధారణ సాహసాన్ని ప్రదర్శించి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచాడు. తెలంగాణ రాష్ట్ర నంది రాక్ క్లైంబింగ్‌కు ఎంపికై, నేపాల్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ మౌంటెనీరింగ్ బేస్‌క్యాంప్ కార్యక్రమానికి అర్హత సాధించిన లింబాద్రి, 5634 మీటర్ల ఎత్తుగల పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించి తన సత్తా చాటాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన బీసీ గురుకుల విద్యార్థి ఇంతటి ఘనత సాధించడం రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు పొందుతోంది. కఠిన శిక్షణ, అపారమైన ధైర్యం, క్రమశిక్షణతో ఈ విజయాన్ని సాధించిన లింబాద్రి యువతకు ఆదర్శంగా నిలిచాడు. ఈ విజయం విద్యతో పాటు క్రీడలు, సాహస క్రీడల్లో కూడా బీసీ గురుకులాల ప్రతిభను చాటుతున్నదని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజారెడ్డి బీసీ గురుకుల ప్రిన్సిపాల్ ఎం. లక్ష్మీ గౌడ్, ఎటిపి కృష్ణవేణి, సీడీ గుడికందుల ప్రదీప్ తదితరులు విద్యార్థిని ఘనంగా అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## డ్రైవింగ్‌లో ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి

### బుల్లెట్ బండిని ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ అక్షిత ప్రతినిధి: 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇంచార్జ్ అలీ బై రిపబ్లిక్ డే రోజున రెండు లక్షల , ఆరవై వేల తో నూతనంగా కొనుగోలు చేసిన రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ బైకును ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెవీ వెహికల్ రోడ్లపై జాగ్రత్తగా నడపాలని తమ పార్టీ కార్యకర్తలకు సూచించారు అదేవిధంగా రోడ్లపై ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ని తప్పనిసరిగా వాడాలని అప్పుడే మన ప్రాణాలకు ఎలాంటి హాని ఉండదని, మీ వెనకాల ఒక కుటుంబం మీపై ఆధారపడి ఉందని అన్నారు కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై అవగాహన అవసరం

### షాద్ నగర్ అదనపు జిల్లా న్యాయమూర్తి స్వాతిరెడ్డి

### ఘనంగా 77 గణతంత్ర దినోత్సవం

### విజేతలకు బహుమతులు అందజేత

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : రాజ్యాంగంపై ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగినప్పుడే క్రమశిక్షణమైన జీవితం అలవడుతుందని షాద్ నగర్ అదనపు జిల్లా న్యాయమూర్తి స్వాతి రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం షాద్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలైన న్యాయవాదులకు ఆమె చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవలే బ్యాడ్మింటన్, క్రికెట్, చెస్, క్యారం బోర్డు, మహిళలకు రింగ్ బాల్ తదితర పోటీలను బార్ అసోసియేషన్ నిర్వహించింది. ఇందులో విజేతలైన వారికి గణతంత్ర వేడుకల సందర్భంగా బహుమతులు అందచేశారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా అదనపు న్యాయమూర్తి స్వాతిరెడ్డి. రిపబ్లిక్ డే సందర్భంగా రాజ్యాంగం విలువలు గురించి మాట్లాడారు.



**బ్యాడ్మింటన్ లో రెండవ బహుమతి గెలిచిన పురుషోత్తం రెడ్డి**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలలో రెండవ బహుమతిని కాంగ్రెస్ యువ నాయకుడు న్యాయవాది పురుషోత్తం రెడ్డి గెలుచుకున్నారు. న్యాయమూర్తిగా ట్రోఫీలు అందుకోవడం సంతోషంగా ఉందని పురుషోత్తం రెడ్డి తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత గొప్ప ప్రజాస్వామ్య చట్టమని 140 కోట్ల మందికి పైగా ఉన్న భిన్నత్వంలో ఏకత్వాన్ని, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో తయారైన ఈ సర్వోన్నత చట్టం 26 జనవరి 1950 నుండి అమలు జరిగిందని పౌరుల ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛను, న్యాయాన్ని పరిరక్షిస్తూ దేశ ఐక్యతను, స్థిరత్వాన్ని కాపాడుతోందనీ పురుషోత్తం రెడ్డి తెలిపారు. రాజ్యాంగం న్యాయవ్యవస్థకు ఎంతో దగ్గరగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## రెపరెపలాడిన త్రివర్ణ పతాక

### ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీఆర్ఎస్ కార్యాలయం, 20వార్డులో మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో బన్సీలాల్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ నాగయ్య, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సరిత, ఏసీపీ కార్యాలయంలో డీసీపీ శిరీష, కోర్టు ఆవరణలో 16వ అదనపు జిల్లా న్యాయమూర్తి స్వాతి రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ యార్డులో కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్ లో సిఐ విజయకుమార్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, డివిజన్ వైద్య కార్యాలయంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడి రమాదేవితో పాటు ఫరూఖ్ నగర్ మండలంలోని వెంకన్నగూడ వెంకన్న కూడా గ్రామపంచాయతీ గ్రామం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ శకుంతల ఆనంద్ , కమ్మదనం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లతా కిరణ్ కుమార్ , ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ చందు నాయక్, వెల్జర్ల గ్రామపంచాయతీ వద్ద బాబు, మొగిలిగిద్ద గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కృష్ణ, మధురాపూర్ లో శివారెడ్డి, కొత్తూరు మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ , రంగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అంజమ్మ, నందిగామ గ్రామపంచాయతీ వద్ద కొమ్ము కృష్ణ, అప్పారెడ్డి గూడ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ మల్లేష్, కొందుర్గు మండలం చెరుకుపల్లి వద్ద సర్పంచ్ యాదయ్య, కేశంపేట మండలం సంఘం లో వేణుగోపాల్ చారి , ప్రజాప్రతినిధులు నాయకులు జాతీయ జెండాలు ఆవిష్కరించి వందనం సమర్పించారు. పట్టణంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, కృష్ణయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, అందే మోహను, దంగు శ్రీనివాస్ యాదవ్, అగనూరి బస్వం, మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, మాజీవైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, వివిధ పార్టీల నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి అందే బాబయ్య, నాయకులు పాల్గొన్నారు.

## కూల్చిన గుడి వద్ద ఆందోళన

### గుడిని కూలగొట్టిన బాధ్యులను వెంటనే పట్టుకొని శిక్షించాలి

### పోలీసులు చర్యలు తీసుకోకుంటే నిరసన కార్యక్రమాలు చేపడతాం

### విశ్వహిందూ పరిషత్తు రాష్ట్ర ప్రముఖ్ మఠం రాచయ్య



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : గుడి కూల్చివేత వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారుతుంది. రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం కిషన్ నగర్ లో రాత్రి జరిగిన గుడి కూల్చివేత వ్యవహారం వివాదాస్పదంగా మారుతుంది.

ఫరూక్ నగర్ మండల పరిధిలోని కిషన్ నగర్ గ్రామంలో నిన్న రాత్రి గుర్తు తెలియని వాహనం ద్వారా గుడి ధ్వంసం కావడంతో విషయం తెలుసుకున్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రముఖ్ మఠం రాచయ్య, రంగన్న మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు, బజరంగ్దళ్ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు వెంటనే విచారణ ప్రారంభించి నేరస్తులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అలా జరగని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడో చోట హిందూ దేవాలయాలపై దాడి జరుగుతుందని, ఇది పూర్తిగా క్షమించరాని నేరమని, దేవాలయాలపై దాడి జరపాలంటే వెన్నుల్లో భయం పుట్టే విధంగా పోలీసులు చర్యలు చేపట్టాలని, అసలు ఈ ధ్వంసం ఎందుకు జరిగిందో నిష్పక్ష పాత విచారణ ద్వారా పోలీసులు వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మఠం రాచయ్య, రంగయ్యతో పాటు ఆర్ఎంపీ డాక్టరులు బుచ్చయ్య, రాజేంద్ర సింగ్, పద్మనాభం,ఆచారి రవి లతో పలువురు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, బజరంగ్దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో అంగరంగ వైభవంగా

# గణతంత్ర వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### కలెక్టర్ ను అభినందించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య





**వరంగల్, అక్షిత బ్యూరో:** 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు.

ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ అంకిత్ కుమార్ లతో కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.

అనంతరం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, లీడ్ బ్యాంక్, ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, చేనేత పారిశ్రామిక శాఖ,మహిళ స్వయం సహాయక సంఘాలు, తదితర శాఖల శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి అంకిత్ కుమార్ లు పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వినూత్న ఓటర్ అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గత ఆదివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అవార్డు స్వీకరించిన నేపథ్యంలో ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కలెక్టర్‌ను శాలువతో సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, జిల్లా అధికారులు,పోలీసు అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్లో

# 77వ గణతంత్ర దినోత్సవ సంబరాలు..






**మియాపూర్ అక్షిత ప్రతినిధి..** 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలలు, కాలనీల్లో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా అట్టేపల్లి రామప్రభు హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, విద్యార్థులకు సందేశం అందించారు. జడ్.పి.హెచ్.ఎస్ మియాపూర్ స్కూల్ మక్త మహబూబ్పేట్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. అనంతరం ఎంపీపీ స్టాలిన్ స్కూల్ కార్యక్రమంలో పాల్గొని అక్కడ జరిగే కార్యక్రమాలకు మైక్ సెట్ అవసరం ఉందని తెలుసుకొని ఒక మైక్ సెట్ ను అందజేయడం జరిగింది.ప్రగతిఎన్క్లేవ్ అధ్యక్షులైన అట్టేపల్లి రామప్రభు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. బాలాజీ నగర్లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం,లేక్ వ్యూ విల్లాస్లో నిర్వహించిన వివిధ పోటీలకు అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బహుమతులు అందజేయడం జరిగింది.మొదటి బహుమతి,రెండో బహుమతి,మూడో బహుమతితో పాటు పాల్గొన్నవారందరికి పార్టిసిపేషన్ బహుమతులు అందజేయడం 117 అడుగుల జెండాతో దేశభక్తి ఊరేగింపు ఉదయం 8 గంటలకు ఆర్బిఆర్ కాంప్లెక్స్ నుంచి ప్రగతి ఎంక్లేవ్ కమిటీ హాల్ వరకు 117 అడుగుల జాతీయ జెండాతో భారీ కాలినడక ఊరేగింపుపిల్లలు, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ భావాన్ని చాటుతూ ప్రధాన ఆకర్షణ గా నిలిచింది.చిన్నారులు భారతమాత, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ లక్ష్మీబాయి, చాచా నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ..భారత రాజ్యాంగం ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించే మహత్తర గ్రంథమనిగణతంత్ర దినోత్సవం ప్రజాస్వామ్యానికి పునాది అనియువత దేశ అభివృద్ధికి బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ భారీ కార్యక్రమంలో అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతోపాటు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, రాజశేఖర్, గిరి,కల్పన , ఆదిత్య, న్యూ కాలనీ మియాపూర్ కాలనీ ఏ సంపత్ కుమార్. వై. రాము యాదవ్, జి. రవి, పి. సత్యం, వై. నరేష్, షేక్ చాంద్, నాగిరెడ్డి, సత్యనారాయణ, ఎ. సుధీర్ కుమార్, సత్యనారాయణ. నవీన్, బాస్కర్, మహేష్. రాజిరెడ్డి, యెల్లన్న, శ్రీనివాస్, లేక్ వ్యూ కాలనీ వాసులు మహిళలు కాలనీ పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.

## కవి బుక్కా సత్యనారాయణ కు రెడ్ క్రాస్ సొసైటీ. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం చర్చి కాంపౌండ్ లో గల సీనియర్ సిటిజన్ అసోసియేషన్ హాలులో రెడ్ క్రాస్ సొసైటీ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా శాఖ తరపునఆ శాఖ అధ్యక్ష కార్యదర్శులు వెలిమినేటి చంద్రమోహన్ ప్రధాన కార్యదర్శి సాదినేని జనార్ధన్ ట్రెజరర్ కే సత్యనారాయణ రెడ్డి వారి జిల్లా కార్యవర్గం సభ్యు ల సమక్షంలో ప్రముఖ కవి రచయిత డాక్టర్ బుక్క సత్యనారాయణకు డాక్టరేట్ పురస్కారం ప్రదానం చేసినందుకు వారిని ఘనంగా పూలమాలలతో సత్కరించి వారిని ఘనంగా సన్మానించారు. న్యూఢిల్లీలో దోమల చెన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ ఫౌండర్ అండ్ చైర్మన్ నేషనల్ ప్రెసిడెంట్ చెన్నారావు వెల్ఫేర్ సొసైటీ న్యూఢిల్లీకి చెందిన కళామంచ్ ఏసీ ఆడిటోరియం ఆపోజిట్ ఆంధ్ర అసోసియేషన్ రోడ్ న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ కవి రచయిత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణ కు ఆ వేదికపై డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు.ఈ డాక్టరేట్ పురస్కారం తెలంగాణ రాష్ట్రంలో వీరు ఒకరికే డాక్టర్ దకటం ఎంతో చెప్పుకోదగ్గ విషయం.ఈ డాక్టరేట్ పురస్కారం అందుకున్న తొలి జిల్లా వ్యక్తిగా అరుదైన గుర్తింపు పొందారు. వీరు మున్సిపల్ కార్పొరేషన్ లో పదవి విరమణ పొందిన తర్వాత ప్రపంచ స్థాయి అవార్డులు 11

జాతీయ స్థాయి అవార్డులు 12 రాష్ట్రస్థాయి అవార్డులు 20 జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ జిల్లా న్యాయమూర్తులు ప్రభుత్వ అధికారులు ఇతర సాహితీ సంస్థలు మరియు సాహితీవేత్తలచే పురస్కారాలు అందుకున్నారు.

## దేశ సార్వభౌమాధికారం కాపాడుట మనందరి బాధ్యత



**వరంగల్, అక్షిత బ్యూరో:** దేశాయిపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవం నగరంలోని దేశాయిపేట గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ జన్ను పూర్ణ ప్రసన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎంప్లాయ్ జన్ను ఆనందరావు ( అబ్రహం) విచ్చేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల జూడో కాంపిటీషన్ లో జాతీయస్థాయిలో దేశాయిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి జన్ను హర్షవర్ధన్ ఎంపికై పంజాబ్ రాష్ట్రంలో ప్రతిభ కనపరచినందున హర్షవర్ధన్ ను స్థానికులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు జన్ను ఆడమ్ జన్ను నూతన్ గిన్నరానీరాజు జన్ను బండి స్వామి సుధాకర్ సునీల్ ఐజక్ బిజెపి నాయకులు జన్ను సుబ్రహ్మణ్యం దామెర రమేష్ జెకె దయాకర్ అశోక్ బిక్షపతి కొత్తూరు మోహన్ మహిళా నాయకులు జన్ను ప్రమీల జన్ను ప్రభావతి గోడి శాల వినోద పద్మ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 12వ మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన తంబూరి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 12వ మహాసభ ఈ నెల 31 న పురస్కరించుకొని సోమవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి వాల్ పోస్టర్ కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం నిర్వహిస్తున్న మహాసభలు సంఘ బాధ్యుల అంకిత భావాన్ని చాటి చెబుతున్నాయని అన్నారు.గ్రామీణ వైద్యులకు తన అభినందనలు ప్రకటించినారు.మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ జానీ మియా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు షేక్ హసన్ వ్యవస్థాపకుడు షేక్ నజీరుద్దీన్ కోశాధికారి బాబుసాహెబ్ సంఘ జిల్లా నాయకులు ఆశ చాంద్ పాషా మహమ్మద్ సాహెబ్ అఫ్జల్ అమీర్ శ్రీరామ్ గిరి జానీ జుల్ఫికేర్ అలీ ఖలీల్ గౌస్ మియా సుభాని తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గణతంత్ర దినోత్సవం వేడుకలు



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సీపీవో భవన ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ చిన్నారులు, ఇతర పోలీస్ సిబ్బందికి స్వీట్లను అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ కవిత, , అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావుతో పాటు ఏసీపీలు ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం బి.గంగారం సాయి స్ఫూర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్నిఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించిన అనంతరం కళాశాల విద్యార్థినీ,విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం డాక్టర్ బి.ఆర్ , అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని, ఇది భారతీయుల అందరి పండుగ అని తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో భారతీయులు ప్రాణాలను సైతం త్యాగం చేసి ఈ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కారకులయ్యారు అని, వారి త్యాగాల ఫలితమే మన దేశంలో మన రాజ్యాంగం అమలులోకి వచ్చి దేశ ప్రజలు స్వేచ్ఛగా సుఖసంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకల్యాన్ని జయించి ఢిల్లీలో జాతీయ వేదికపై వైద్య సేవలు

### ఎర్రకోట పరేడ్లో సేవలందించిన వాడి గ్రామ వైద్యుడు డా. గోలి శ్రీనివాస్





**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** వేల్పూర్ మండలం వాడి గ్రామానికి చెందిన డాక్టర్ గోలి శ్రీనివాస్ తనలోని వైకల్యాన్ని జయించి, దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వైద్య సేవలు అందించి ప్రత్యేక గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన పేద కుటుంబంలో జన్మించిన ఆయన రెండో ఏట పోలియో బారిన పడి కుడికాలుకు వైకల్యం ఏర్పడినప్పటికీ, మొక్కవోని ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి ఎదిగారు.

పదో తరగతి వరకు ఆర్మూర్ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో, ఇంటర్ ఉప్పల్వాయి గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించారు. అనంతరం కరీంనగర్‌లోని చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో 2006లో మెడిసిన్ పూర్తి చేశారు. 2013?14లో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో, 2015లో సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో వైద్య సేవలు అందించారు. 2015 యూపీఎస్సీ ఎంపికలో సీఎంసీ బ్యాచ్‌కు ఎంపికై, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసీడీ) క్యాడర్ కేటాయింపు పొందారు.

ఇంతకు ముందు 2023?24లో కర్తవ్యపథ్ (రాజ్‌పథ్)లో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో రాష్ట్రపతి, ప్రధాని పాల్గొన్న కార్యక్రమాల్లో భారత రక్షణ బలగాలు, పోలీసు సిబ్బంది, పరేడ్లో పాల్గొన్న వారికి వైద్య సేవలు అందించారు. అలాగే 2022?23లో ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్వచ్ఛందంగా మెడికల్ టీంకు నాయకత్వం వహించారు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ క్యాడర్ అభ్యర్థులకు మూడు సంవత్సరాల పాటు ఫిజికల్ టెస్టుల సమయంలో కూడా స్వచ్ఛంద వైద్య సేవలు అందించారు.

కోవిడ్ మహమ్మారి సమయంలో తన వైకల్యాన్ని లెక్కచేయకుండా నిర్విరామంగా సేవలందించడంతో పాటు, సఫాయి కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సేవలకు గాను కేంద్ర ప్రభుత్వంతో పాటు ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర ప్రభుత్వాల నుంచి పలు అవార్డులు అందుకున్నారు.

**"గర్వంగా ఉంది"**

గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి దేశ రాజధానిలో రాష్ట్రపతి, ప్రధాని వంటి ముఖ్యులకు వైద్య సేవలు అందించే బృందానికి నాయకత్వం వహించడం గర్వంగా ఉందని డాక్టర్ గోలి శ్రీనివాస్ తెలిపారు. ఇది తన ఒక్కడి విజయం కాదని, తనకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరి విజయంగా భావిస్తున్నానని అన్నారు.

"డాక్టర్ గోలి శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలనుండి స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎర్రకోట, కర్తవ్యపథ్‌ల వద్ద స్వచ్ఛందంగా వైద్య సేవలు అందిస్తూ తన సేవాభావాన్ని చాటుకుంటున్నారు."

# మన వంతుగా సమాజాన్ని మార్చుకుందాం....

### ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీత......



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మానవాళిని ఎంతో మార్చిందని,ఈ మార్పు ఒక్కరికే కాకుండా మనమంతా కలిసి కట్టుగా సమాజాన్ని మార్చుకునేలా అడుగులు వేయాలని సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీత సూచించారు.గణతంత్ర దినోత్సవం సందర్భముగా సోమవారం జిల్లా కేంద్రంలోని డిపో గ్యారేజీ ఆవరణలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జెండావిష్కరణ చేసి మాట్లాడారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా భారతదేశంలో మన హక్కులను రాజ్యాంగ బద్ధంగా పొందగలుగు చున్నామని అన్నారు.జనవరి 26,1950 న మనకు ఇచ్చిన ఈ అవకాశంతో ప్రజలకు చట్టబద్ధత కల్పించినట్లు చెప్పారు.దేశ స్వాతంత్రం కోసం పోరాడి అశువులు బాసిన సమరయోధులకు మనమంతా రుణపడి ఉండాలని పేర్కొన్నారు.

మన హక్కులను కాపాడుకుంటూనే మన బాధ్యతలను సైతం గుర్తుంచు కోవాలని కోరారు.ప్రతి ఉద్యోగి వారి కేటగిరీలో ఉన్న బాధ్యతను తెలుసుకొని బాధ్యత ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా బస్సు డ్రైవర్లు,కండక్టర్లు ప్రయాణికులతో ఎక్కువగా తత్సంబంధాలు కలిగి ఉన్నందున ప్రయాణికులను సంస్థ వైపు ఆకర్షించే విధంగా ఎక్కువ ఎర్నింగ్స్ సాధించాలని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భముగా గతంలో కంటే ఎక్కువ ఓఆర్ సాదించినందుకు ఈ సందర్భంగా సిబ్బంది ఆమె కృతజ్ఞతలు తెలిపారు.మున్ముందు కూడా ఇదే స్ఫూర్తితో అందరూ సహకరినీ చూసుకుంటూ మన డిపోను ప్రథమ స్థానములో నిలపడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ సైదులు, ఏఎంటిపి,ఏఎంటిఏ, ఏఎంఎఫ్ వెల్ఫేర్ బోర్డు కమిటీ సభ్యులు, సూపర్వైజర్లు, డ్రైవర్లు,కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది,సెక్యూరిటీ సిబ్బంది,రిటైర్డ్ సిబ్బంది,పిహెచ్చి డ్రైవర్లు,ఈవి బస్సు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారంగా గాజులరామారం చిత్తారమ్మ జాతర

**రెండు రోజుల్లో లక్షన్నర భక్తులకు దర్శనం**

**సీసీ కెమెరాలతో సైబరాబాద్ పోలీసుల ప్రత్యేక నిఘా**

**తప్పిపోయిన చిన్నారులు, వృద్ధులకు నిమిషాల్లోనే ఆచూకీ , కుటుంబానికి అప్పగింత**





**అక్షిత న్యూస్ / గాజులరామరం:** భక్తుల కోర్కెలను కొంగుబంగారంగా నెరవేర్చే ఇలవేల్పు గాజులరామారం శ్రీ చిత్తారమ్మ అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతుంది . గత 51 సంవత్సరాలుగా నిరంతరంగా నిర్వహించబడు తున్న ఈ జాతరను కన్నుల పండుగగా జరుపుకుంటారు . జంట నగరాల్లో పది రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరిగే ఏకైక దేవస్థానంగా గుర్తింపు పొందిన శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయంలో భక్తుల రద్దీతో పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. 1970-76 సంవత్సరాల మధ్య గాజులరామారం గ్రామం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొన్న కాలంలో ఈ ఆలయ చరిత్రకు బీజం పడింది. అప్పట్లో గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలు, కరువు పరిస్థితులు, పంట నష్టాలతో అల్లాడుతున్న వేళ గ్రామసభ నిర్వహించి పరిష్కార మార్గాలపై చర్చించారు. ముదుచింతలపల్లి, కరకపట్ల గ్రామాల్లోని చిత్తారమ్మ ఆలయం నుంచి పసుపుకుంకుమ తీసుకొచ్చి చిన్న అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో గ్రామంలో పరిస్థితులు మెరుగుపడ్డాయని స్థానికులు విశ్వసిస్తారు. అప్పటి నుంచి నేటి వరకు భక్తులు కోరిన కోర్కెలు నెరవేరుస్తూ చిత్తారమ్మ అమ్మవారు ఇలవేల్పుగా కొలవబడుతున్నారు.

పది రోజుల పాటు జరిగే జాతరలో సుమారు ఐదు లక్షల మందికి పైగా భక్తులు హాజరవుతారని ఆలయ కమిటీ తెలిపారు . ఈ ఆదివారం మరియు సోమవారం సెలవు రోజులు కావడంతో లక్షన్నర మందికి పైగా భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. క్యూలైన్లు, తాగునీరు, వైద్య సదుపాయాలతో పాటు దర్శన నిర్వహణ సాఫీగా సాగింది.

ఆలయ కమిటీ ఛైర్మన్ అంతయ్య గౌడ్ మాట్లాడుతూ, భాగ్యనగరంతో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని తెలిపారు. భక్తుల భద్రత, సౌకర్యాల కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.



**జాతర ప్రశాంతంగా సాగేందుకు సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా**

సీసీ కెమెరాల పర్యవేక్షణలో పోలీసుల దేగకన్ను నిఘా కొనసాగుతోంది .

కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటిరెడ్డి నేతృత్వంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు డీసీపీ పురుషోత్తం యాదవ్, ఏసీపీలు బాల గంగిరెడ్డి, నరేష్ రెడ్డి, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, ట్రాఫిక్ సీఐ నరసింహారావు తదితరులు ప్రత్యేక ప్రణాళికతో విధులు నిర్వహించారు. చిన్నారులు, వృద్ధులు తప్పిపోయిన ఘటనల్లో సీసీ కెమెరాలు, మైక్ ప్రకటనల ద్వారా నిమిషాల్లోనే వారి ఆచూకీ కనుగొని కుటుంబాలకు అప్పగించడంతో భక్తులు పోలీసులపై ప్రశంసలు కురిపించారు.

వీఐపీ హంగామా లేకుండా సామాన్య భక్తులకు సైతం తక్కువ సమయంలో దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవడం విశేషం. ఫలహారం బండి ఊరేగింపు, భవిష్యవాణి (రంగం) వంటి ప్రత్యేక కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగాయి.

# అంకితభావంతో పనిచేస్తే అగ్రస్థానంలో అభివృద్ధి

**వనపర్తిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందంజలో ఉందన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరుతున్నాయని తెలిపారు. ఈ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలంటే అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఈ సందర్భంగా వివరించారు. జిల్లాను








అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు అంకితభావంతో పని చేయాలని సూచించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దేశభక్తిని ప్రతిబింబించే నృత్యాలు, గీతాలు అందరిలో ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**అంబేద్కర్ నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ..**

**విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫిజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. దేశభక్తి, రాజ్యాంగ విలువలు ప్రతిబింబించేలా ఈ వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమానికి మియాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమై, దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగ రూపకల్పనకు కృషి చేసిన మహానుభావులను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిందని అన్నారు. గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను గుర్తుచేసే గొప్ప సందర్భమని తెలిపారు. ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఇటువంటి సహాయం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి పిల్లవాడు చదువులో ముందుకు సాగేందుకు సమాజం సహకరించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశవ్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మా అసోసియేషన్ లక్ష్యమని తెలిపారు. సామాజిక సమానత్వం, విద్య, అవగాహన పెంపొందించేందుకు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, గోపాల్, జగదీశ్వర్, రఘునందన్ రావు, యాదగిరి, వినోద్, బాబి, చిన్న యాదగిరి, శోభన్ బాబు,పెద్ద యాదగిరి, సన్నీ, ఆనంద్ పాల్, రిపోర్టర్ అశోక్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన డీపీఆర్ఓ



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పౌర సంబంధాల, సమాచార శాఖ కార్యాలయంలో పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.ఏ.రషీద్ 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, మీడియా ( ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్)మిత్రులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని యాద్గీర్ రోడ్ మార్గంలో గల మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలలో నిర్వహించిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగదీష్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్ అక్షిత బ్యూరో:** సోమవారం రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్మాణాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలసి వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో టీ,యూ,ఎఫ్,ఐ,డి,సి రూ. 5 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్ జైల్, స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

## పులిగిల్ల లోఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగురవేసిన సర్పంచ్ పల్లెర్ల అనూష



**వలిగొండ/అక్షిత న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పల్లెర్ల అనూష జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు గ్రామ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం అహింస శాంతి సంఘీభావం సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు కొమ్మిడి లక్ష్మా రెడ్డి,జక్క వెంకట్ రెడ్డి,ఉపసర్పంచ్ వడ్డేమాని దేవేందర్,కళ్ళెం సుదర్శన్ రెడ్డి,వాకిటి రాంరెడ్డి, బుగ్గ వెంకటేశం,పాశం స్వామి, పైల్ల మల్లారెడ్డి, బుగ్గ మనోజ్, బుగ్గ మల్లేష్,వార్డు మెంబర్లు, వేముల నాగరాజు, వేముల పుష్ప,వేముల అనిత,పర్వతం సంతోష, పినింటి ఉమారాణి కంచి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాసు



**చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి:** గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని ఉత్తమ ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్ అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని భువనగిరిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఎస్పీ ఆకాంక్ష యాదవ్ చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పని చేస్తూ ట్రాఫిక్ సేవల్లో ఉత్తమ ప్రతిభ చూపించారు.గతంలో శ్రీనివాసు ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ నా విధి నిర్వహణ నా కర్తవ్యం గా భావించాను.ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా ప్రజలకు సేవలు అందిస్తూ విధి నిర్వహణ చేస్తాను.సుధీర్ రెడ్డి కానిస్టేబుల్ చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇతను కూడా ప్రశంస పత్రం తీసుకున్నాడు

# గణతంత్ర వేడుకల్లో స్పెషల్ అట్రాక్షన్స్ 77 మీటర్ల జాతీయ జెండా...

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

### రూ.4 లక్షల 40 వేల సొంత నిధులచే నగదు బహుమతులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** పటాన్‌చెరులో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో స్పెషల్ అట్రాక్షన్స్ గా 77 మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అందరిని అలరించింది.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సహకారం..ప్రజల అండదండలతో పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పటాన్‌చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి,మైత్రి మైదానం, ఎంపీడీవో,ఎమ్మార్వో,ముదిరాజ్ భవన్ తో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మినీ ఇండియాగా పేరుందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు.వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు..రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను సాధిస్తున్నామని తెలిపారు.అనంతరం నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు,మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి.వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలకు ప్రథమ బహుమతి రూ.20 వేల,ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు,పోటీలో పాల్గొన్న ప్రతి పాఠశాలకు రూ.5000 చొప్పున రూ.4 లక్షల 40 వేలు అందజేశారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,మాజీ జెడ్పీటిసి జైపాల్, మాజీ కార్పొరేటర్ సపానదేవ్, తహసిల్దార్ హరి బాబు,ఎంపీడీవో యాదగిరి, ఎంపీఓ హరి శంకర్ గౌడ్,డీఎస్పీ ప్రభాకర్,జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎంఈఓలు నాగేశ్వరరావు నాయక్,రాథోడ,సీఐ వినాయక్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,దశరథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,గూడెం మధుసూదన్ రెడ్డి,వెంకటేష్, మొహమ్మద్ షకీల్,ఇమ్రాన్ ఖురైషి,పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.






## దేశభక్తి స్ఫూర్తితో గీతంలో 77వ గణతంత్ర వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు







**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం (26 జనవరి 2026న) గాంధీ కూడలిలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా,దేశభక్తి స్ఫూర్తితో జరుపుకున్నారు.వందేమాతరం ఇతివృత్తంగా,ఆత్మనిర్భర్ భారత్ చొరవతో అనుసంధానించిన ఈ వేడుకలు,సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్య విలువలు, స్వావలంబన పట్ల జాతి నిబద్ధతను ప్రతిబింబించాయి.ఉదయం 9.00 గంటలకు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ నిర్మాణంలో విద్యా సంస్థల కీలక పాత్రను వివరిస్తూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు.సాంకేతికత,ఆవిష్కరణలు,నిరంతర శ్రేష్ఠత ద్వారా దేశ నిర్మాణంలో విశ్వవిద్యాలయాలు పోషించే కీలక పాత్రను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు.విద్యార్థులు,అధ్యాపకులు, సిబ్బంది తాము ఎంచుకున్న రంగాలలో ప్రపంచ స్థాయి ఫలితాలను సాధించడానికి దృష్టి కేంద్రీకరించి,పట్టుదలతో,నిబద్ధతతో ముందుకు సాగాలని ఆయన కోరారు.విశ్వవిద్యాలయ భద్రతా సిబ్బందితో పాటు ఎన్ సీసీ క్యాడెట్లు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కవాతు నిర్వహించారు.గీతం విద్యార్థి విభాగాలైన కళాకృతి, అన్వేష క్లబ్బుల సాంస్కృతిక ప్రదర్శనలు,ఉత్సాహభరితమైన బిహు నృత్యం ఆహూతులను అలరించాయి.ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్,భద్రతా సిబ్బందికి వారి అంకితభావ సేవకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.గీతం స్టూడెంట్ లైఫ్ నిర్వహించిన ఈ కార్యక్రమం తేనేటి విందుతో ముగిసింది. విద్యార్థులు,అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, వారందరినీ ఐక్యంగా,దేశభక్తితో ఈ వేడుకలు ఏకం చేశాయి.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

### బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటా

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బచ్చనబోయిన నాగేష్





**నాంపల్లి, అక్షిత న్యూస్:** మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో పొగాకు నగేష్ పూరి గుడిసె విద్యుత్ షాక్ కు గురై పూర్తిగా దగ్ధమైన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బచ్చనబోయిన నగేష్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు 5000 నగదు తక్షణ సాయం కింద అందించడం జరిగింది. కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా అధికారులు స్పందించి వారికి ఆర్థికంగా చేయూతను అందించాలని ఆయన అన్నారు. అదేవిధంగా దామెర గ్రామానికి చెందిన బచ్చనబోయిన మల్లమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న నగేష్ మృతుని కుటుంబ సభ్యులనుపరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు 10.000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దామెర గ్రామ మాజీ సర్పంచ్ దామెర యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ ఎన్ చారి, బచ్చనబోయిన రవి, రమేష్ పూదరి మదార్, బత్తుల వెంకటయ్య, కదారి పెద్దులు 9 వార్డు సభ్యులు పూదరి సైదులు, దామెర చంటి రాఖీ, పోలే నర్సింహ, గడగోని వెంకటేష్, బచ్చనబోయిన నగేష్, నక్క శ్రీను, దాసరి ముత్తయ్య, అంజయ్యా, కదారి సాయిదయ్య, చలపతి రెడ్డి అనిల్,ఉఘపల్లీ అంజయ్యా, సురిగి స్వామి మద్ది స్వామి (సిపిఐ) నాయకులు దామెర రమేశ్ కోరే సాయిలు, కదారి శ్రీకాంత్, ఉగ్గపల్లి చంద్రయ్యా కొనిరెడ్డి యాదయ్య, యాదవ సంఘం పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.